క్లుప్తంగా

మండల సర్వసభ్య సమావేశం వాయిదా



పర్వతగిరి : మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ లూనావత్ కమల పంతులు అధ్యక్షతన గురువారం తల పెట్టిన మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో వాయిదా పడింది. ఈ మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ఎంపీడీఓ శంకర్‌నాయక్ ప్రకటిం చారు. ఎన్నికల కోడ్ ముగిశాక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ వెంక టస్వామి, ఎంపీడీఓ శంకర్‌నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

రాయపర్తి : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయా లైన ఘటన మండలంలోని కాట్రపల్లి శివారు లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివ రాలిలా.. వర్ధన్నపేటకు చెందిన ఆరెల్లి అయ్యప్ప, కొండేటి శ్రీకాంత్ ద్విచక్ర వాహనం పై కాట్రపల్లి దిశగా వస్తుండగా మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు కావడంతో వారికి వర్ధన్నపేటలోని ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం వరం గల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

పరామర్శ



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన ననుమాస సాంబయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుం బాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి (మో కుదెబ్బ) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు అనంతుల రమేశ్ గౌడ్ ఆధ్వర్యంలోని బృందం గురువారం పరామర్శించింది. తొలుత సాం బయ్య చిత్రపటానికి రమేశ్, నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు తడుక కొంరయ్య, చెన్నారావుపేట అధ్యక్షుడు గొడి శాల మల్లయ్య, నాయకులు మండల యాకయ్య, ఊటుకూరి అశోక్, మచ్చిక సదానందం తదితరులు పాల్గొన్నారు.

నాయకుడి తల్లికి..



దుగ్గొండి : బీఆర్ఎస్ కూకట్‌పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా పని చేస్తున్న మం డలంలోని నాచినపల్లికి చెందిన పుచ్చకాయల కిరణ్‌కుమార్‌రెడ్డి తల్లి విజయను హైదరాబాద్ లోని ఓ ఆస్పత్రిలో వెన్నుపూస శస్త్రచికిత్స చేయించుకున్న సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై కిరణ్‌కుమార్‌రెడ్డితో ఎమ్మెల్యే మాట్లాడారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, సతీశ్ అరోరా తదితరులున్నారు.

ఆర్థికసాయం

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఘొ గిలిచర్లకు చెందిన సిలువేరు కమలాకర్ ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి టెన్త్ నాటి మిత్రులు గురు వారం రూ.52 వేల 600 సాయం అందజే శారు. తొలుత కమలాకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో కమలాకర్ స్నేహితులు సముద్రాల శ్రవణ్‌కుమార్, కైలాస సంతోశ్, నూనేటి శ్రీకాంత్, కొత్తపెల్లి నాగరాజు, నేరెల్ల అనిల్, గనిపాక దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం..

నర్సంపేట : పట్టణంలోని ఒకటో వార్డుకు చెం దిన ఎగ్గె కొమురయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కౌన్సిలర్ దేవోజు తిరు మల సదానందం గురువారం 50 కేజీల బియ్యం అందజేశారు. తొలుత బాధిత కుటుం బాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ అధ్యక్షుడు కొల్లాపురం రాజేశ్, మైనార్టీ విభాగం పట్టణ ఉపాధ్యక్షుడు అఫ్జల్ పాషా, నాయకులు జమాలుద్దీన్, జెట్టి ప్రవీణ్, కుసుంబ నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఐనవోలు: పున్నేలు ఫీడర్‌లో నేడు (శుక్రవారం) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అం తరాయం ఉంటుందని ఏఈ రమేశ్ గురు వారం ఒక ప్రకటనలో తెలి పారు. పున్నేలులో, వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని పేర్కొ న్నారు. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ కోరారు.

చెరువులకు మరమ్మతు చేసేదెన్నడు?

కదలని అధికార యంత్రాంగం

- తూముల మరమ్మతుల్లేక గతేడాది పంట వేయని దుస్థితి
- ప్రస్తుత ఖరీఫ్ నాటికైనా జరిగేనా..!



ఎల్గూర్ రంగంపేట చెరువు జాలుతూము మరమ్మతు కోసం శ్రమిస్తున్న రైతులు

సంగెం : మండలంలోని చెరువులు, కుంటలకు మర మ్మతులు చేసేదెన్నడని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలంలో తలెత్తిన సమస్యలకు వేసవిలో మరమ్మతులు చేసి పరిష్కరించాల్సి ఉండ గా రెండు మూడేళ్లుగా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలంలో 73 భారీ, మధ్య, చిన్న తరహా చెరువు లు, కుంటలున్నాయి. వాటిలో నల్లబెల్లి, పల్లారు గూడ, కాట్రపల్లి, మొండ్రాయి, చింతలపల్లి గ్రామాల ఊర చెరువులు, ఆశాలపల్లి కొత్త చెరువు, చింతలపల్లిలోని తాళ్ల చెరువు, కొండ సముద్రం, మోర్తాల కుంట, నార్లవాయి పెద్ద చెరువు, రాళ్లకుం ట, పల్లారుగూడ చింతకుంట, కొత్తగూడెం తెట్టెకుం ట, ఎల్గూర్ రంగంపేట రెవెన్యూ శివారులోని భద్రో నికుంట, గవిచర్ల కిందికుంట 15 చెరువుల తూముల షట్టర్ల మరమ్మతు చేయించాల్సి ఉంది. వీటిలో చింతలపల్లి తాళ్లచెరువు, ఊరకుంట, నార్ల వాయి రాళ్ల కుంటలకు తప్ప మిగితా 12 చెరువు లకు కట్టల మరమ్మతులతోపాటు నల్లబెల్లి, ఆశాల పల్లి, పల్లారుగూడ, కాట్రపల్లి, చింతలపల్లి, కొత్తగూ డెం చెరువుల పంట కాల్వల మరమ్మతు చేపట్టాల్సి ఉందని గుర్తించి రూ.5.05 కోట్ల మంజూరీ కోసం ప్రతిపాదన పంపినట్టు ఐబీ ఏఈ హమీద్ చెప్పారు.

అధికారులు గుర్తించనివి

ఐబీ అధికారులు మరమ్మతుల అవసరాన్ని గుర్తిం చని చెరువుల, తూముల షట్టర్లు, కట్టలు మరిన్ని ఉన్నట్టు రైతులు చెబుతున్నారు. సంగెంలోని ఊర చెరువు జాలుతూము, ఎల్గూర్ రంగంపేట జాలు తూము, మిట్ట తూము, నర్సానగర్‌లోని మద్దెలకుం ట తూముల మరమ్మతు చేపట్టాల్సి ఉంది. ఎల్గూర్ రంగంపేట పెద్దచెరువు కట్ట మధ్యలో ప్రమాదకరం గా ఉంది. గతేడాది వర్షాకాలంలో తెగిపోయే ప్రమాదం ఉంటే నాటి ఎస్సై భరత్ చొరవ తీసుకుని టిప్పర్ల ద్వారా మట్టి పోయించి జేసీబీతో స్థానికుల సహకారంతో తాత్కాలికంగా కట్ట తెగిపోకుండా కాపాడారు. జాలుతూము నుంచి నీరు బయటకు రాకపోవడంతో గజ ఈతగాళ్ల సాయంతో ప్రయ త్నించినా ఫలితం లేక ఐబీ అధికారులే దగ్గరుండి జేసీబీ సాయంతో తూము షట్టర్ పగుల గొట్టిం చారు. తర్వాత షట్టర్ బిగించినా నీరు ఆగకుండా వృథా పోతుండడంతో గత ఖరీఫ్‌లో ఎక్కువ నీరు వెళ్లిపోయి పంటల కాల్వలు తెగిపోయి పలువురు రైతుల పొలాల్లో పంట కొట్టుకుపోయి ఇసుక మేటలు వేసిన విషయం తెలిసిందే. రైతులే సొంత డబ్బులు వేసుకుని పంట కాల్వలను పూడ్చుకు న్నారు. తరచూ తెగిపోతుండడంతో పలువురు రైతు లు రబీలో పంట వేసుకోలేదు. సంగెం చెరువులో నీరు ఉన్నా తూము నుంచి నీరు రాక రబీలో వరి సాగు చేసుకోలేదని రైతులు వాపోయారు. అయినా ఐబీ అధికారులు ఇప్పటికీ వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపలేదు. ఎల్గూర్ రంగంపేట జాలు తూము నుంచి షట్టర్ బాగాలేక నీరు వృథా పోతుండడంతో రబీలో వరి సాగు చేసిన రైతుల పొలాలు ఆరక మాములు వరికోత యంత్రంతో కోయిస్తే గంటకు రూ.2 వేలు అయ్యే దానికి చైన్ యంత్రంతో రూ.3 వేల 500 వెచ్చించి వరి పంట కోయించాల్సి వచ్చిందని తెలిపారు. మొత్తం 18 ఫీట్ల సామర్థ్యం ఉన్న చెరువులో నేటికి 8 ఫీట్లకుపైగా నీరు ఉండగా ఈ నీరు వచ్చే ఖరీఫ్ పంటకు సరిపోతాయని రైతులు చెప్పారు. తూము షట్టర్ మరమ్మతు చేయకపోవడంతో నీరు వృథా పోతున్నదని రైతులు వాపోతున్నారు.

తూము మరమ్మతుకు రైతుల అవస్థలు

తూము మరమ్మత్తు గురించి ఐబీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో రైతులే మరమ్మతుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తూము లోకి నీరు రాకుండా తాత్కాలికంగా మట్టి బస్తాలు వేసి కట్ట ఏర్పాటు చేశారు. ప్రమాదమని తెలిసినా తూములో చేరిన బురద, రాళ్లు, గడ్డి వలలను తొల గించడానికి ప్రయత్నిస్తున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



జాలుతూము షట్టర్ కిందకు దిగక నీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించు కోలేదు. కాలం నెత్తిమీదకు వచ్చింది. జూన్‌లో వర్షాలకు మొదలైతే నీరు మరింత ఎక్కువై పనులు చేయడానికి ఇబ్బంది తలెత్తుతుంది. త్వరగా మర మ్మత్తులు చేపట్టాలి.

-బెజ్జంకి సురేందర్, రైతు, ఎల్గూర్ రంగంపేట

కాల్వలకు లైనింగ్ ఏర్పాటు చేయాలి



ఎల్గూర్ రంగంపేట చెరువు కిం దున్న పంట కాల్వలకు లైనింగ్ చేయాల్సి ఉంది. ఎక్కువ నీరు ప్రవహించాల్సి ఉండడంతో కాల వ్లో జమ్ము, ఇతర తీగ ఉండడంతో నీరు ప్రవహిం చక పలు చోట్ల గండ్లు పడి తెగిపోయి పొలాలు కోతకు గురవుతున్నాయి. చివరి పొలాలకు నీరు అందడం లేదు.

-వాసం మొగిలి, రైతు

ప్రతిపాదనలు పంపిస్తాం

ఇప్పటికే 15 చెరువుల మరమ్మతులకు ప్రతిపాదన లు పంపించాం. ఎల్గూర్ రంగంపేట, సంగెం తదితర చెరువుల తూముల మరమ్మతుకు ప్రతిపా దనలు పంపిస్తాం, నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేయిస్తాం. ఎల్గూర్ రంగంపేట జాలుతూము కోసం ఇప్పటికే కొంత సొంత నిధు లు ఖర్చు చేశాం, మరిన్ని నిధులతో పనులు పూర్తి చేయిస్తాం. రైతులు సహకరించాలి.

-హమీద్, ఐబీ ఏఈ

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కబడ్డీ అసోసి యేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, టార్గెట్‌బాల్ అసోసియే షన్ జిల్లా చైర్మన్ పుల్లూరి శ్రీనివాస్ తెలిపారు. మం డలంలోని అశోక్‌నగర్, అయోధ్యనగర్ గ్రామాల్లో నెల రోజులుగా నిర్వహిస్తున్న అథ్లెటిక్స్, వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాలు గురువారం సాయంత్రం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి బాటలు వేస్తాయని చెప్పారు. విద్యార్థి దశలోనే చదువులతోపాటు ఆటపాటల్లో నూ రాణించేలా ప్రయత్నిస్తే ఉద్యోగ అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయులు చుంచ కొమ్మా లు, వెంకన్న, భిక్షపతి, కబడ్డీ కోచ్ యాట రవికుమా ర్, వీరస్వామి, కిరణ్, మల్లయ్య, భాస్కర్, రాజేశ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

రాయపర్తి(వర్ధన్నపేట): రామాలయ నిర్మాణం పేరు చెప్పి ఎల్లమ్మచెరువులోని నల్లమట్టి తరలిం చేందుకు ప్రయత్నించగా ఉప్పరపల్లి గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న ఎల్లమ్మచెరువు మట్టిని మాజీ ప్రజాప్రతినిధితోపాటు మరికొందరు ఓ కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదుర్చుకుని ఇటుకబట్టీలకు తర లించి డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివ రకు ఆ లెక్కలు కూడా చెప్పలేదు. సదరు మాజీప్ర జాప్రతినిధితోపాటు మరికొందరు రామాలయ నిర్మాణం పేరు చెప్పి మళ్లీ ఒప్పందం చేసుకునేం దుకు ప్రయత్నించగా స్థానికులు నిలదీశారు. లెక్క లు చెప్పేంత వరకు చెరువులోని నల్లమట్టిని అన ధికారంగా తీయడం సరికాదని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారితో వాగ్వాదానికి దిగారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న స్వామి, తదితరులు

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిధిలోని అక్కల్‌చెరువు శిఖం భూమిని ఆక్రమిం చుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ముగ్దుంపురం పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బోనగిరి స్వామి, ముదిరాజ్ కుల పెద్ద పెద్దమ్మల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువు వద్ద గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు, ఆయకట్టు రైతులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్వామి, రాజేందర్ మాట్లాడారు. సర్వే నంబర్ 2545లో 40.25 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందన్నారు. ఇటీవల చెరువు సమీపంలో భూమి కొన్న కొందరు రైతులు చెరువులో హద్దులు ఏర్పాటు చేసి మొరంతో చెరువును పూడ్చి ఆక్రమిం చుకుంటున్నారని తెలిపారు. సుమారు 70 మంది మత్స్యకారులు చెరువుపై ఆధారపడి జీవిస్తుండగా చెరువు కింద 150 ఎకరాల ఆయకట్టు సాగవుతోం దని చెప్పారు. చెరువు ఆక్రమణతో ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా తయారవుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ఇకనైనా ప్రభుత్వంతోపాటు ఐబీ, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించి చెరువు శిఖం భూమిని ఆక్రమణ నుంచి కాపాడడం తోపాటు హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు ముత్యం యాకయ్య, ముత్యం వీరస్వామి, రాజయ్య, తూటి రమేశ్, పారిశ్రామిక సంఘం డైరె క్టర్లు ముత్యం భద్రయ్య, సదానందం, రాజు, మహేశ్, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల ప్రజాప రిషత్ కార్యాలయంలో రేపు (జూన్ 1)న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీ డీఓ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఎంపీటీ సీలు, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'ఎస్సార్ విద్యాసంస్థల్లో భారీగా ఫీజులు'

గీసుకొండ : ఎస్సార్ విద్యాసంస్థల్లో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) రాష్ట్ర అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ తెలిపారు. మండలంలోని మొగిలిచర్లలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడారు. ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యం ఫీజులను ఇష్టారీతిన వసూలు చేస్తున్నారని చెప్పారు. పల్లెల్లోకి ఎస్సార్ విద్యాసంస్థల ప్రమోటర్లు చేరుకుని పేద విద్యార్థు లను మభ్యపెట్టి చేర్చుకుని తదనంతరం బలవం తంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విమ ర్శించారు. ఆ విద్యాసంస్థల యాజమాన్యం తీరుతో పలువురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఉన్నాయని చెప్పారు. ఎస్సార్ విద్యాసం స్థలను నిషేధించాలని డిమాండ్ చేశారు.

అమరుల ఆశయాలను కొనసాగించాలి



అమరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్, నాయకులు

నర్సంపేట : ఎన్‌కౌంటర్‌లో హత్యకు గురైన కాచిన పల్లి అమరుల ఆశయాలను కొనసాగించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఆకాంక్షించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పట్టణంలో డివిజన్ కార్యదర్శి ఎలకం టి రాజేందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన అమరుల సంస్మరణ సభలో శ్రీనివాస్ మాట్లా డారు. పీడిత ప్రజల సమస్యలు పరిష్కరించలేని బూర్జువా ప్రభుత్వాలు ప్రజల కోసం పోరాడుతున్న విప్లవకారులను చంపడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా నరమేధం సాగుతోం దని ఆందోళన వెలిబుచ్చారు. కాచినపల్లి అమరుల బాటలో నూతన ప్రజాస్వామ్య విప్లవం సాధిం చడం కోసం ఏకం కావాలన్నారు. తొలుత అమ రుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బండి కోటే శ్వర్‌రావు, రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, సూర్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, భోగి సారంగపాణి, పూలక్క, నర్సింగం, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'కోళ్లఫారాలతో కాలుష్యం'

రాయపర్తి : కోళ్లఫారాలతో దోమలు, ఈగలు ప్రబలి పర్యావరణ కాలుష్యం ఏర్పాడుతోందని ఎంపీటీసీ భూక్య క్రాంతి తెలిపారు. మండలంలోని పన్యా నాయక్‌తండా గ్రామ పరిధిలో కోళ్లఫారాల వద్ద ఆమెతోపాటు తండావాసులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడారు. గ్రామ పరిధిలో కోళ్లఫారాలను ఉండనీయమని గ్రామస్తులు తీర్మాణం చేసినట్లు తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన కోళ్లఫారాలను సైతం తీసివేయా లని కోరారు. కార్యక్రమంలో భూక్య రవి, మాలోతు దేశీరాం, భూక్య రాజారాం, దేవ్లా, నూనావత్ కిషన్, భూక్య సంతోశ్, గుండు, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యఉద్యమాలతోనే పేదల రాజ్యస్థాపన

నర్సంపేట రూరల్ : ఐక్యఉద్యమాలతోనే పేదల రాజ్యస్థాపన జరుగుతుందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేత రాయల చంద్రశేఖర్ తెలిపారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ రాజకీయ శిక్ష ణా తరగతులకు ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. గత 50 ఏళ్లుగా పేదల రాజ్యస్థాపన కోసం వివిధ రకాల పోరాటాలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. రాజ్యా ధికారం సాధించే స్థాయిలో పోరాటాలు ఉపయోగపడలేదని చెప్పారు. పం టలకు రైతులు ధర నిర్ణయించలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వెలిబుచ్చారు. ఢిల్లీ రైతుల పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో నిరుదోగ్యం భారీగా పెరిగినా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించని దుస్థితి నెలకొందని చెప్పారు. పేదల రాజ్యస్థాపన కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో 50 ఏళ్లుగా పోరాడుతున్నట్టు వివరించారు. ఉపాధి హామీ పథ కంతో పేదల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కార్యక్రమంలో నాయ కులు చిన్న చంద్రన్న, గడ్డం సదానందం, అడ్డూరి రాజు, ఫణి, శ్రీనివాస్, దార లింగయ్య, అర్షం అశోక్, చొప్పరి పైడి, కొమురయ్య, శివ పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తే కఠిన చర్యలు



ఖానాపురం : షాపును తనిఖీ చేస్తున్న సీఐ



పర్వతగిరి : రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ

ఖానాపురం : ఎరువులు, విత్తనాల విక్రయంలో రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సంపేట రూరల్ సీఐ రాజగోపాల్ స్పష్టం చేశారు. మండలంలోని కొత్తూరు, ఖానాపురంల్లోని ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆధ్వర్యంలోని బృం దం గురువారం తనిఖీ చేసింది. స్టాక్ వివరాలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం సీఐ రాజగోపాల్ మాట్లాడారు. సీజన్‌లో విత్తనాల కృత్రి కొరత సృష్టించవద్దని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందించాలని చెప్పారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరు కునే ప్రసక్తే లేదన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అధిక ధరలకు విక్రయాలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు. కల్తీ విత్త నాలు విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. షాపుల వద్ద స్టాక్ వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రైతులకు ఆటంకాలు ఎదురుకాకుండా చూడాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, ఏఈఓ సం తోశ్, సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

పర్వతగిరి : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్య లు తప్పవని ఏఓ ప్రశాంత్ తెలిపారు. మండలం లోని పలు ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాలను ఎస్సై వెంకన్నతో కలిసి ఏఓ ప్రశాంత్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించొద్దని స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని, బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు.

వర్షం కురిస్తే రికార్డులు తడుసుడే..



గీసుకొండ తహసీల్దార్ కార్యాలయం

- మరమ్మతులకు నోచుకోని తహసీల్దార్ కార్యాలయం

గీసుకొండ: గీసుకొండ తహసీల్దార్ కార్యాలయం రిపేర్లకు నోచుకోవడం లేదు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన కార్యాలయంలోని పైకప్పుతోపాటు గోడ లు బలహీనపడ్డాయి. వర్షం వస్తే గోడల వెంట, పైకప్పు నుంచి గదుల్లోకి నీరు చేరి కంప్యూటర్లు, రెవెన్యూ రికార్డులు తడుస్తున్నాయి. గత వర్షాకాలం లో కార్యాలయంలోని రెండు కంప్యూటర్లు కాలిపో గా, రికార్డు గదిలోని రెవెన్యూ రికార్డులు తడిచిపో యాయి. తహసీల్దార్ గది, డీటీ, రికార్డులు భద్రప రిచే గదుల్లో పైకప్పుతోపాటు గోడల నుంచి నీరు లీక్ అవుతుండటంతో ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి కార్యాలయాన్ని మరమ్మతు లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విష యమై ‘సాక్షి’ గురువారం తహసీల్దార్ ఎండీ.రి యాజుద్దీన్‌ను వివరణ కోరగా రిపేర్ల విషయం గురించి కలెక్టర్‌కు నివేదించామని, ఆర్అండ్‌బీ అధికారులు ఇటీవల కార్యాలయానికి వచ్చి పరిశీలించి వెళ్లారని తెలిపారు.

ఆర్ఎస్పీని విమర్శిస్తే గుణపాఠం తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్

రాయపర్తి (వర్ధన్నపేట) : బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు ఆర్ఎస్పీ (ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్)ను విమ ర్శిస్తే ఎమ్మెల్యే నాగరాజుకు గుణపాఠం తప్పదని ఆ పార్టీ జిల్లా నాయకుడు మంద శ్యామ్ అన్నారు. వర్ధ న్నపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అధ్యక్షతన గురు వారం నిర్వహించిన సమావేశంలో శ్యామ్ మాట్లా డారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు స్థాయి మరచి ప్రవీణ్‌కుమార్‌పై విమర్శలు చేశాడని తెలిపారు. మరోసారి నోరు జారితే గల్లీలో కూడా తిరగనియ్యమని చెప్పారు. స్వేరోలను రౌడీషీటర్లు గా అభివర్ణించాడని, డీసీపీగా నాగరాజు పని చేసిన కాలంలో ఎంత మంది స్వేరోల మీద రౌడీషీట్ ఓపెన్ చేశాడో లెక్క చెప్పాలన్నారు. అదృష్టం కలిసి వచ్చి నాగరాజు ఎమ్మెల్యే అయ్యాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర మార్కులు కొట్టే యడం కోసమే దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇంకోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు తుమ్మల యాకయ్య, సిలువేరు కుమారస్వామి, జన్ను రాములు, పిట్టల రాజు, కొండేటి శ్రీనివాస్, కంజర్ల రవి, మహేశ్, ఎలికట్టె యాకయ్య, కొండేటి సుధాకర్, కొండేటి భాస్కర్, గబ్బెట బాబు, మార పెల్లి వంశీ, తాళ్లపెల్లి వెంకటస్వామి, బొట్ల కార్తీక్, ప్రశాంత్, జిలుకర దివాకర్, శిగ అరుణ్, మాదారపు విజయ్, మంద మహేశ్, సంకినేని వెంకట్, మధు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య



మాట్లాడుతున్న వెంకటయ్య

నెక్కొండ : ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కా రమే సీఐటీయూ ధ్యేయమని తెలంగాణ జీపీ ఎం ప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెం కటయ్య తెలిపారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఐక్యత, పోరాటం సీఐటీయూ నినాదాలని చెప్పారు. ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, నాయకులు మేర్గు మధార్, సింగం ఉపేంద్ర, ఈదునూరి భిక్ష పతి, భూక్య దేవేందర్, శ్రీనివాస్, కృష్ణ, కరుణాకర్, యాకయ్య, రాజు, కుమార్, నాగమ్మ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

పర్వతగిరి : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వా లని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి ఈసంపెల్లి బాబు డిమాండ్ చేశారు. మండల కేం ద్రంలో మోహన్ అధ్యక్షతన గురువారం నిర్వహిం చిన సమావేశంలో బాబు మాట్లాడారు. ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించింద న్నారు. జూన్ 11న తహసీల్దార్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నా జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మాదాసి యాకోబు, జంగా మల్లికార్జున్, కొల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.